# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ఖండన** **తేది.04-06-2017.**

ఈ రోజున అనగా ది.04.06.2017న కొన్ని ప్రముఖ పత్రిక శీర్షికలలో ప్రదానంగా రాజధాని అయిన అమరావతిలో పెరుగుతున్న గన్ కల్చర్, భూకబ్జాలు సెటిల్‌మెంట్లలో తుపాకుల వినియోగం, విజయవాడ కేంద్రంగా విడిభాగాల దిగుమతి. సరుకు రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అక్రమార్కులు. అని ప్రచురించడం జరిగింది. ఇందులో ప్రచురించిన సంఘటనలు వాస్తవదూరంగా ఉండి, విషయాలపై పూర్తి అవగాహన లేకుండా ప్రచురించడమైనది.

ఈ శీర్షికలో ఉదహరించినట్టుగా విజయవాడ నగరంలో ఏకేసులలో గన్‌లను వాడలేదు. ఒక ప్రముఖ పత్రిక శీర్షికలో ఒక జిల్లా నుండి వచ్చిన కొంత మంది వ్యక్తులు ఒక స్థల వివాధంలో ఎదుటి వారిని బెదింరిచడానికి గన్‌లను వాడినట్లు చెప్పినారు. కాని ఇది పూర్తిగా అవాస్థవము. ఇందులో మీరు చెప్పిన విధంగా ఎక్కడా గన్‌లను ఉపయోగించలేదు. ఆ సంఘటనలలో కారకులైన వారి పూర్వాపరాలను విచారించి కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరిగింది.

నిన్న విజయవాడ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఒన్‌టౌన్‌లో ఒక ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో అనుమానంపై సోదాలు నిర్వహించడం జరిగింది. పూర్తి సోదాలు నిర్వహించిన తరువాత వ్యాపారపరమైన అసూయతో గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చిన తప్పుడు సమాచారం అని తేలింది. ఈ తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తుల కొరకు విచారణ జరుగుతుంది. కాని విషయాన్ని పూర్తిగా తెలుసుకోకుండా వార్తను ప్రచురించడం జరిగింది.

ఇటువంటి ఊహాజనిత వార్తలు మరియు ధ్రువీకరించని విషయాలు ప్రచురించడం వల్ల ప్రజలలో ఒక విధమైన ఆభధ్రతా భావం మరియు చెడు సంకేతాలు అంది శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది.

పై విషయాలు పూర్తిగా ఊహాజనితాలు మరియు సత్యదూరాలు. కాస్త ఓపికతో సంబంధిత అధికారుల ద్వారా వాస్తవాలను తెలసుకుని వార్తను ప్రచురించి ఉంటే ప్రజలకు నిజాలు తెలుసుకునే అవకాశం ఉండేది. ఇటువంటి వాస్తవ దూరమైన వార్తలు పేరొందిన ప్రముఖ పత్రికలలో ప్రచురించడం దురదృష్టకరం.

---xx---